లిక్టన్‌స్టైన్ వారసత్వ యువరాజు అలోయిస్ భారతదేశంలో అధికారిక పర్యటన (25–28 అక్టోబర్, 2026)

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు, లిక్టన్‌స్టైన్ రాజ్యానికి తాత్కాలిక దేశాధినేత అయిన వారసత్వ యువరాజు అలోయిస్ 2026 అక్టోబర్, 25 నుంచి 28 వరకు భారతదేశంలో అధికారిక పర్యటన చేపట్టనున్నారు. ఆయన వెంట ఆయన సతీమణి, వారసత్వ యువరాణి సోఫీతో పాటు, ఉన్నత స్థాయి అధికారుల బృందం, ప్రముఖ పారిశ్రామికవేత్తలతో కూడిన వ్యాపార ప్రతినిధి బృందం కూడా పర్యటించనుంది.

2. 2026లో యువరాజు అలోయిస్ భారతదేశంలో పర్యటించడం ఇది రెండోసారి. ఆయన ఇంతకుముందు ఫిబ్రవరి 2026లో జరిగిన ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు న్యూఢిల్లీని సందర్శించారు. అతను ఇంతకు ముందు 2010, 2018లో భారతదేశాన్ని సందర్శించారు.

3. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, గౌరవనీయులైన యువరాజు అలోయిస్ ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించనున్నారు. వాణిజ్యం, ఇన్వెస్ట్‌మెంట్, సైన్స్, టెక్నాలజీ, ఆవిష్కరణలు, ప్రజల మధ్య పరస్పర మార్పిడులు, ప్రాంతీయ, ప్రపంచ పరిణామాలపై అభిప్రాయాల మార్పిడి వంటి వివిధ రంగాలలో సహకారం గురించి చర్చించనున్నారు.

4. వారసత్వ యువరాజు అలోయిస్, గౌరవనీయులైన రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ముతో సమావేశం కానున్నారు. ఆయన గౌరవార్థం రాష్ట్రపతి అధికారిక విందును కూడా ఏర్పాటు చేయనున్నారు. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ కూడా వారసత్వ యువరాజు అలోయిస్‌ను మర్యాదపూర్వకంగా కలవనున్నారు.

5. ఈ పర్యటన ముఖ్యంగా 2025లో భారతదేశం-ఇఎఫ్‌టిఎ వాణిజ్య మరియు ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాన్ని అమలు చేసినప్పటి నుండి భారతదేశం మరియు లిక్టన్‌స్టైన్ మధ్య పెరుగుతున్న సంబంధానికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని భావిస్తున్నారు.

6. ఈ పర్యటన భారత్, లిక్టన్‌స్టైన్‌ల మధ్య స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు, పరస్పర ఆసక్తి ఉన్న కొత్త రంగాల్లో భాగస్వామ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం కల్పిస్తుంది.

న్యూఢిల్లీ

24 అక్టోబర్, 2026